
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 11 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 11 August 2024 PAGES : 8 PRICE : 3/-



## న్యాయమూర్తికి.. న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్
- న్యాయమూర్తి ఎప్పుడూ తన 'పాదముద్రలను' ఇసుకపై వదిలివేస్తాడు.
- న్యాయవాది వాదనలు ఎంత ఎంత ఆకట్టుకునేలా ఉన్నా.. ఆ వాదనలు భవిష్యత్తు తరాలకు దూరమవుతాయి'



## క్యాబినెట్ కొత్త సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ టీవీ సోమనాథన్

- ప్రస్తుతం ఆయన భారత ఆర్థిక కార్యదర్శిగా ఉన్నారు
- డాక్టర్ సోమనాథన్ తమిళనాడు కేడర్‌కు చెందిన 1987 బ్యాచ్ అధికారి.
- దేశంలోని పలు శాఖల్లో సోమనాథన్ కీలక పాత్ర
- సోమనాథన్‌కు పరిపాలనా సేవలలో సుదీర్ఘ అనుభవం

# హైదరాబాద్‌లో జోయిటాస్

- అమెరికాలో మరో యూనివర్సిటీతో సీఎం రేవంత్ ఒప్పందం
- విజయవంతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన
- ఇప్పటి వరకు మొత్తం 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు
- మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి
- తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు
- స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం రాష్ట్ర యువత భవితకు కొత్త బాటలు




**హైదరాబాద్**

తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికాలోని బడా కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటోంది. ఇప్పటి వరకు మొత్తం 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. భారీ పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి అమెరికా టూర్ సక్సెస్‌గా కొనసాగుతోంది. యూఎస్‌లోని ప్రముఖ కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో రేవంత్ బృందం వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. తాజాగా.. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాలిఫోర్నియా లోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శనివారం నాడు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్‌లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని - మిగతా3లో

# టీటీడీపీలో పాత కమిటీల రద్దు

- త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై ఫోకస్
- యువకులకు, బీసీలకు పెద్దపీట
- సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాతనే టీటీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని వెల్లడి
- ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం



**హైదరాబాద్**

తెలంగాణలో భవిష్యత్‌లో అధికారంలోకి రావడమే లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై ఫోకస్ పెడతానని అన్నారు. 15 రోజుల్లో తెలంగాణలో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. యువకులకు, బీసీలకు పెద్దపీట వేస్తామని అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాతనే టీటీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని వెల్లడించారు. టీటీడీపీ ముఖ్యనాయకుల సమావేశంలో చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. - మిగతా3లో

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 ఏండ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు
- వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు
- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్ షా పాత్ర ఎంతో ఉంది



**న్యూఢిల్లీ**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు - మిగతా3లో

## తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో

# వైద్యులు గైర్హాజరు తో రోగుల అవస్థలు

- ప్రజా పాలనలో ప్రజా వైద్యం అగమ్యగోచరంగా మారింది
- విష జ్వరాలతో కిక్కిరిసిన తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రి
- కంటికి కనిపించని ప్రభుత్వ వైద్యులు





**షణ్ముఖ వెలుగు తిరుమలయపాలెం ప్రతినిధి ఆగష్టు 10** ప్రజా పాలనలో ప్రజా వైద్యం అగమ్యగోచరంగా మారింది తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వైద్య విధాన పరిషత్తు ఆరోగ్య కేంద్రంలో ఉదయం 11 గంటల వరకు ఒక్క వైద్యుడు కూడా విధులకు హాజరు కాకపోవడంతో విష జ్వరాలతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటే వైద్యులు మాత్రం నిర్లక్ష్యంగా వారి సొంత ఆస్పత్రులలో విధులు నిర్వహించు కుంటూ ప్రభుత్వ వైద్యులుగా లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్తున్న విషయం ప్రజా పాలనలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలుపుతున్న విషయం తెలిసిందే ఇటీవల తిరుమలాయపాలెం వైద్యశాలను పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు అయినప్పటికీ వైద్యులు తమ కర్తవ్యం నిర్వహించకుండా విధులకు దుమ్మా కొడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి తీరు అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అనే విధంగా తయారయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ పి రిసిప్ట చింపడం తప్ప ప్రైవేట్ ఆస్పత్రి మీద ఉన్న ఆసక్తి ప్రభుత్వ ఆసుపత్రుల పై లేకపోవడం గమనార్హం. విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ వైద్యులు తిరుమలయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో వై ద్యులు ప్రతిరోజు డ్యూటీకి రాకపోవడంతో రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శనివారం రోజున ఆస్పత్రిలో 14 మంది డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా ఇద్దరు డాక్టర్లు మాత్రమే విధులకు హాజరయ్యారు మిగతావారు ఏమయ్యారు అనే విషయం ఎవరికీ తెలియదు రోగులకు సరైన వైద్య సేవలు అందించకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు సుమారు మూడు వందల మంది వరకు ఔట్ పేషెంట్లు వస్తుంటారు. కాగా.. ఇద్దరు వైద్యులు మాత్రమే ఉన్నారు. ఒకరు ఆస్పత్రి సూప రింటెండెంట్.. (జనరల్ సర్జన్), డాక్టర్ (పిల్లలు వైద్యులు) మాత్రమే రోగులకు అందుబాటులో ఉంటున్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో సేవలు అందించడంలో జాప్యమవుతోందని విధుల్లో ఉన్న డాక్టర్లు తెలిపారు. ఆస్పత్రికి సరిపడా వైద్యులు ఉన్నా వైద్యం చేసేవారు లేక రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు వందల మంది రోగులు ఆస్పత్రికి వస్తుంటారు. ఆస్పత్రి పనితీరుపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయి. విధులకు గైర్హాజరయ్యే వైద్యులపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా

# కేసీఆర్ నిర్వాకం

- కేసీఆర్‌ను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పాయె... గుడిసె పాయె
- తక్షణమే కేసీఆర్ సొంతం గ్రామం చింతమడక లో పర్యటించాలని అధికారులకు ఆదేశాలు
- బేషజాలకు పోకుండా చింతమడకలో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేస్తాం
- తన దృష్టికి వచ్చిన వెంటనే పేదోళ్ల కష్టాలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్**

ఎనకట ఒకడు ఉన్న ఇల్లు పీకి పందిరి వేసినట్టుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పనితనం కూడా ఆలాగే ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. తన పుట్టినిల్లు అయిన చింత మడక గ్రామంలో సిఎం హోదాలో ఐదేళ్ల క్రితం డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తానని పేదోళ్ల ఇండ్లన్నీ కూల్చి వేసి ఇప్పటివరకు వారికి నిలువ నీడ లేకుండా చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్భాలు పలికిన ఆయన ఉన్న ఉరోళ్లకే పంగ నామాలు పెట్టారని విమర్శించారు. "చింతమడకలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ - మిగతా3లో

వెలుగు
ఆదివారం 11 ఆగస్టు 2024

# పెంబర్తి గుండ్ల గూడెం గేటు వరకు శిథిలావస్థలో ఉన్న రోడ్డు ను బాగు చేయండి

...జూకంటి పౌలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 10:** పెంబర్తి నుండి గుండ్లగూడెం గేటు వరకు ఉన్న రోడ్డు శిథిలావస్థగా మారిన రోడ్డును బాగు చేయమని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆ రోడ్డును పరిశీలిస్తూ ఆయన మాట్లాడుతూ గతంలో నేషనల్ రోడ్డుగా ఉండి ఎంతో సౌకర్యంగా ఉండేదని ప్రస్తుతం బైపాస్ రోడ్డు ఏర్పడిన తర్వాత గుంతల మయంగా మారి శిథిలావస్థకు చేరుకున్న ఈ రోడ్డు ను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా శ్రీనివాసపురం పటేల్ గూడెం శివలాల్ తండా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అసౌకర్యం గా మారిన ఈ రోడ్డు వల్ల గతంలో గ్రామల ప్రజలు ఈ గుంతల్లో పడి కాళ్ళు చేతులు విరుకొట్టుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని ప్రయాణికులు ప్రాణాల సైతం కోల్పోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలకు చాలాసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకిచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు పట్టించుకొని రోడ్డు నిర్మాణానికి సరిపడా నిధులు విడుదల చేసి మూడు గ్రామాల ప్రజల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి లక్ష్మీనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు భీమగాని కిషన్ చెక్కిళ్ల పరుశరాములు ఆటో డ్రైవర్ చెక్కిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా రత్న పురస్కారం అందుకున్న జర్నలిస్టు గుర్రాల నాగరాజు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్టు గా కొనసాగుతూ పలు ప్రింట్ ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ సామాజికంగా రాజకీయంగా ప్రజలను యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను ఉత్తమ జర్నలిస్ట్ గా సేవా రత్న పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లో ఎస్ ఎల్ పి ఎస్ జే ఆర్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా గుర్రాల నాగరాజు మాట్లాడుతూ పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాము లాంటిదని ఎన్నో ఒడిదుడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. జర్నలిస్ట్ అంటేనే సరైన వేతనం లేని కలం కార్మికులని ఇలాంటి పురస్కారంతో గుర్తింపు నివ్వడం జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తానని చెప్పారు. ఈ అవార్డులు అందించిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న ఎస్ జెఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా సర్దార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ వంగపల్లి అంజయ్య స్వామి కుక్కటపు చంద్రశేఖర్ టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ షా నూర్ బాబా పలువురు సినీ ప్రముఖులు గాయకులు ఆధ్యాత్మిక వేత్తలు కవులు కళాకారులు సినీ నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష బరిలో మెట్ పల్లి పెంట ప్రణయ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 10:** సామాజిక సేవను తమ సేవగా భావించి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కు ముఖ్య అనుచరుడు గా అలాగే ప్రస్తుతం కీ.శే రాములు తనయుడు కొమిరెడ్డి కరంచంద్ తో ఉంటూ పలు సమస్యలపై పోరాటం చేస్తూ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న పెంట ప్రణయ్.. ఈనెల 14వ తేదీనా జరగనున్న యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడి గా ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు ఎన్నికల్లో తనను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను కోరారు యువతరానికి సేవ చేయడానికి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నన్ను అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ గురువారం మెట్ పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 2014 నుండి 2019 వరకు కోరుట్ల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడిగా కొనసాగానని విద్యార్థి నాయకుడిగా నియోజకవర్గ విద్యార్థి కాలేజీ సమస్యలపై వసతులపై ధర్నాలు రాస్తారోకోలు చేశానని తెలిపారు. 2019లో జరిగిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికల బరిలో నిలిచి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందానని గుర్తు చేశారు అనంతరం పట్టణ మున్సిపల్ ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయానని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు నిర్వహించిన హాత్ జోడో బాత్ జోడో కార్యక్రమంలో పాల్గొని జగిత్యాల జిల్లాలో మొదటి స్థానం దక్కిందని తెలిపారు. సుదీర్ఘకాలంగా పార్టీ కార్యక్రమాలతోపాటు అత్యవసర పరిస్థితుల్లో ఎందరో బాధితులకు రక్తదానం చేసి అండగా నిలిచానని సామాజిక సేవలో సైతం ముందుండే తన సేవలను దృష్టిలో పెట్టుకొని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కోరారు.

## మెట్ పల్లిలో నూతనం గా ప్రారంభమైన సైనిక్ ఫౌండేషన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 10:** మెట్ పల్లి పట్టణం చావిడి వద్ద సైనిక్ ఫౌండేషన్ ప్రారంభించారు ఈ ప్రారంభ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ మార్గం హన్మాండ్లు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ పిప్పర రాజేష్ కౌన్సిలర్ మర్రి సహదేవ్ జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్ లతో పాటు పలువురు ముఖ్య అతిథులుగా హాజరై నిస్సహాయులైన ముప్పై మంది పేద వారికి సైనిక్ ఫౌండేషన్ తరపున నిత్యావసర సరుకులు అందజేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో ఇటువంటి సేవా కార్యక్రమం ప్రారంభం కావడం సంతోషకరమని ఇంతటి గొప్ప సేవా కార్యానికి శ్రీకారం చుట్టిన ఫౌండేషన్ సభ్యులను అభినందించ తగ్గ విషయమని వారు చేస్తున్న సేవా భావన పేదవారికి చేయూత గా ఉంటుందని ఇటువంటి మంచి కార్యక్రమానికి సైనిక్ ఫౌండేషన్ ద్వారా యువత ముందుకు రావడం మంచి పరిణామమని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో సైనిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాస చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు అరిగెల రాకేష్ లు మాట్లాడుతూ భవిష్యత్తులో ఫౌండేషన్ తలపెట్టబోయే వివిధ సహయ కార్యక్రమాల కార్యాచరణను ప్రకటించారు ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సహాయార్థులు పరిసర ప్రజలు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఆలేరు ఎస్సై వెంకట శ్రీను కు ఘన వీడ్కోలు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎస్సై వెంకట శ్రీను బదిలీ అవుతున్న సందర్భంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రె అశోక్ నాయకులు పల్లె మహేష్ ఎలుగల వంశీ ఎండి గోరెమియా జంగిటి శ్రీధర్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన రాజోజు నరేంద్ర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు బాలెంల సైదులు ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలెంల సాగర్ తల్లపెల్లి పున్నం బండ యాదగిరి బాలెంల మల్లయ్య అనంత చారి బోయిపెల్లి నర్సయ్య కురిమిల్ల భూషణం నాగుల పెల్లి పాండు మహిళ విభాగం నాయకులు దాసరి వీరలక్ష్మి పూలమ్మ గుత్తా వినోద యూత్ కాంగ్రెస్ నాయకులు కందుకూరి నరేష్ బండ నరేందర్ బోయిపెల్లి మధు మేకల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పేరెంట్స్ నూతన కమిటీ ఎన్నిక

పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా మందుల కిరణ్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శనివారం రోజున ప్రిన్సిపాల్ రమా మేడమ్ ఆధ్వర్యంలో నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గా మందుల కిరణ్ ఎన్నికయ్యారు అనంతరం మందుల కిరణ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు విద్యార్థి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల పాఠశాల కు నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఉపాధ్యక్షుడు దప్పు యాదగిరి సెక్రటరీ కూరపాటి సుమలత జాయింట్ సెక్రటరీ సిరిపంగి బాలకృష్ణ కమిటీ సభ్యులు సంజీవ భీరయ్య యాదగిరి నరసింహ జనార్ధన్ ను ఎన్నుకోబడ్డారు.

## ఆర్ కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నిక






**షణ్ముఖ వెలుగు అల్వాల్ ప్రతినిధి ఆగస్టు 10:** అల్వాల్ మచ్చ బొల్లారం లోని ఆర్ కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్లో స్టూడెంట్ క్యాబినెట్సన్ శనివారం ఎన్నుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలకు ఉన్న విశిష్టతను తెలిపే విధంగా పాఠశాలలోని విద్యార్థులందరూ ఓటు హక్కును వినియోగించుకొని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. స్టూడెంట్ క్యాబినెట్ కార్యక్రమానికి అల్వాల్ ఎస్సై అంబిక ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాబినెట్ లో ఎన్నుకోబడిన విద్యార్థి ప్రతినిధులను అభినందించి వారికి తమ బాధ్యతలను గుర్తు చేశారు. తద్వారా భవిష్యత్తులో ఆత్మవిశ్వాసంతో ముందుకు కొనసాగాలని ఆశీర్వదించారు. స్టూడెంట్ క్యాబినెట్ ప్రతినిధులను సన్మానించి వారికి బ్యాడ్జిలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత కుమారి అధ్యాపక బృందం పేరెంట్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లేష్ యాదవ్ ను సన్మానించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 10 :** ఇటీవల జాతీయ నంది అవార్డు అందుకున్న జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన ఘనవేని మల్లేష్ యాదవ్ ను తెలంగాణ భవన్ లో ఆదివారం రోజున బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మల్లేష్ యాదవ్ చిన్న వయసులోనే జగిత్యాల జిల్లాలో పలు గ్రామాలలో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ తనకంటూ గుర్తింపు తెచ్చుకొని నంది అవార్డు అందుకోవడం ఎంతో శుభ సూచకమని ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని అన్నారు.

# సుచిత్ర అకాడమీలో ముగిసిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు

-యువ నాయకుల నైపుణ్యాలను మెరుగుపర్చాలి
-పలు అంశాలపై చర్చించిన యువ నాయకులు
-దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 290 మంది విద్యార్థుల హాజరు
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కమిటి ఎక్స్

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 10 :** సుచిత్ర అకాడమీ నిర్వహించిన రెండు రోజుల 6 వ వార్షిక సదస్సు మోడల్ యునైటెడ్ నేషన్స్ కూలంకుషంగా చర్చలు అంతర్ దృష్టితో కూడిన చర్చలు సాంస్కృతిక మార్పిడి మధ్య ఎంతో ఘనంగా ముగిసింది. 'వాయిసెస్ ఆర్ ఐఎస్ఈ సొల్యూషన్స్ సోర్' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సు, ప్రపంచ ఐక్యత బాధ్యత యొక్క భావాన్ని పెంపొందిస్తు ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి నగరం లో ఉన్న యువకులను ఒకచోట చేర్చింది. యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ (యూ ఎన్ ఎస్ సి), ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్ హెచ్ ఆర్ సి), జాయింట్ క్రైసిస్ కమిటీ (జెసి సి ), హై లెవల్ పొలిటికల్ ఫోరమ్ ఆన్ సస్టైయినబుల్ డెవలప్మెంట్ ( హెచ్ ఎల్ పి ఎఫ్ ), ఆల్ ఇండియా పొలిటికల్ పార్టీస్ మీట్ (ఎఐపిపిఎం), ఇంటర్నేషనల్ ప్రెస్ (ఐపి), ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసి ) ఉన్నత స్థాయి తో సహా పలు కమిటీలలో వివిధ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 290





మంది విద్యార్థులు ఉత్సాహ భరితమైన చర్చల్లో పాల్గొన్నారు. వీటిల్లో "కమిటీ ఎక్స్" ఒక ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది, ప్రతినిధుల అనుకూలత మరియు శీఘ్ర ఆలోచనను పరీక్షించే ఒక ఆశ్చర్యకరమైన కమిటీ. ఇది కౌన్సిల్ ఆన్ ఫారిన్ రిలేషన్స్ కు చెందినది. రెండవ రోజు 'నో బ్యాగ్ డే' విద్యార్థులను దగ్గర చేర్చడానికి ఇది ఒక గొప్ప కార్యక్రమం. అత్యుత్తమ ప్రదర్శనలు ఉత్సాహ పూరితమైన సామాజిక సమావేశానికి గుర్తింపుగా అవార్డుల కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా సుచిత్రా అకాడమీ ప్రిన్సిపల్ దీపా కపూర్ మాట్లాడుతూ సుచిత్రా ఎంయుఎన్ 6.0 కేవలం ఒక సదస్సు మాత్రమే కాదు. ఇది యువ నాయకులు తమ నైపుణ్యాలను మెరుగుపరిచి, శాశ్వత స్నేహాలు ను ఏర్పరచుకుని, మెరుగైన ప్రపంచానికి దోహదపడే మార్గదర్శక వేదికగా నిలవాలనే ఉద్దేశ్యంతో గత 6 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామనీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధుల వ్యక్తిగత ఎదుగుదల అభ్యాస అనుభవాలు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అన్నారు. ఈ సదస్సు నిర్వాహకులు అందరికీ ఉత్తేజకరమైన మరియు సమృద్ధిగా తమ అనుభవాన్ని అందించడంలో ఎంతో నేర్పు కనబరిచారు.. ఈ సంవత్సరపు ఎంయుఎన్ ముగిసినప్పటికీ అంతర్దృష్టితో కూడిన చర్చలు మరియు సహకార స్ఫూర్తి యొక్క ప్రతిధ్వనులు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

# హైదరాబాద్‌లో జోయిటాస్

-మొదటిపేజీ తరువాయి

ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి.

**బయోడిజైన్ ఆవిష్కరణలు..**

తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం రేవంత్ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీ లోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ సీఎంకి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రం ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**హెల్త్ కేర్ రంగంలో నైపుణ్యాల కోసం..**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం రాష్ట్ర యువత భవితకు కొత్త బాటలు వేస్తుందని చెప్పారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవెలప్మెంట్‌లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో తెలంగాణలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

**హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్**



పంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కెపాబులిటీ సెంటర్ ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జొయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు.

హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్ కు మరింత గుర్తింపు తెస్తుందని రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ సీఎం బృందానికి తెలిపారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందని.. తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. జొయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. జొయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# హైడల్ ప్రాజెక్టుల్లో గరిష్ట విద్యుత్ ఉత్పత్తికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు, సిబ్బంది గుర్తుంచుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24 గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం.. విద్యుత్ శాఖ మంత్రి అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.



సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో తద్వారా ఏర్పడిన నష్టాన్ని గుర్తు చేశారు. ఇక ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదన్నారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదనకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఆదేశించారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మౌలిక వసతుల కల్పన కు ఎన్ని నిధులైన వెచ్చిస్తాం: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్...





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 10:** 125 – గాజులరామారం డివిజన్ కైలాష్ హిల్స్ నందు 29.60 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్ లతో పాటు నిజాంపేట్ కార్పొరేషన్ కొంపల్లి దుండిగల్ మున్సిపాలిటీల్లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఎంతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన కు ఎన్ని నిధులైన వెచ్చిస్తానని తెలియజేశారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్:

కొంపల్లి లో జరిగిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోలో టాలీవుడ్ నటి శ్రీలీల గ్రేస్







**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 10:** హైదరాబాదు నగరంలోని కోంపల్లి లో క్రెడాయ్ ఆధ్వర్యంలో జరిగిన అత్యుత్తమ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రదర్శించే అద్భుతమైన ఈవెంట్ ను నిర్వహించినందుకు క్రెడాయ్ బృందాన్ని శ్రీ లీల అభినందించారు. నగరంలో రియల్ ఎస్టేట్ రంగం అనూహ్యంగా అభివృద్ధి చెందడాన్ని ఎత్తిచూపుతూ ప్రదర్శనలో పాల్గొన్న డెవలపర్లకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. హైదరాబాద్ ఒక్క వేగవంతమైన అభివృద్ధి పై తన అభిప్రాయాలను వ్యక్తపరిచిన శ్రీ లీల అభివృద్ధి చెందుతున్న ఈ నగరంలో సొంత ఇంటిని సొంతం చేసుకోవాలనే వారి కలను సాకారం చేసుకోవడానికి సౌకర్యం సౌలభ్యం తో కూడిన జీవితాన్ని ఆస్వాదించడానికి వ్యక్తులకు ఇది సరైన తరుణం అని ఉద్ఘాటించారు. కొంపల్లి లోని శ్రీ కన్వెన్షన్ సెంటర్ లో 2వ క్రెడాయ్ బిలిటీ–నేపథ్య ప్రాపర్టీ షో ఆగస్ట్ 11, 2024 వరకు సందర్శకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రదర్శనలో అపార్ట్ మెంట్ లు కాంప్లెక్స్‌లు విల్లాలు ప్లాట్లు వాణిజ్య స్థలాలు వంటి ప్రధాన ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ప్రాజెక్టు లు ఉన్నాయి. బాలానగర్ కొంపల్లి శామీర్ పేట్ మేడ్చల్ అల్వాల్ పఠాన్‌చెరు లలోని ప్రాజెక్టు లు ఉన్నాయి

## టీటీడీపీలో పాత కమిటీల రద్దు

-మొదటిపేజీ తరువాయి

టీటీడీపీలో పాత కమిటీలను రద్దు చేస్తూ చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఉన్న కమిటీలను రద్దు చేశారు. ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అనంతరమే తెలంగాణ టీడీపీ నూతన అధ్యక్షుడి ఎంపిక చేస్తారని సమాచారం. ఏపీ తరహాలోనే కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ప్రతి నెల రెండో శనివారం, ఆదివారం తెలంగాణకు రానున్నారు. పార్టీ నిర్మాణం పైనే దృష్టి సారించనున్నారు.

## ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా కేసిఆర్ నిర్వాకం

-మొదటిపేజీ తరువాయి

రూమ్ ఇండ్ల నిర్మించి ఇస్తానని 22 జులై 2019 లో ఆర్భాటంగా ప్రకటించారు. పెద్ద సారు చేసిన ప్రకటనను నమ్మి తమ ఇళ్లను, గుడిసెలను అక్కడి నిరుపేదలు సర్కారుకు అప్పగించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వాటిని కూల్చి వేశారు. ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన మేరకు లబ్ధిదారులను గుర్తించి 1909 ఇళ్లను అధికారులు మంజూరు చేశారు. కానీ 1215 ఇళ్ల ను నిర్మించడానికి మాత్రమే కాంట్రాక్టర్లు ఒప్పందం చేసుకున్నారు. 694 ఇళ్లకు అగ్రిమెంట్ జరగలేదు, నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు, గత ఏడాది డిసెంబర్ నాటికి నాలుగు సంవత్సరాల లో 1103 ఇళ్ల ను మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 148 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో దాదాపు 60 నుంచి 70 కుటుంబాలు ఉన్న ఇంటిని, గుడిసెలను కోల్పోయి రోడ్డున పడ్డాయి. పలువురు పేదలు పొలంగట్ల దగ్గర గుడిసెలు వేసుకున్నారు. మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలస పోయారు. ఇళ్ల కోసం ఐదేళ్లుగా కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు, కానీ...ఇల్లు రాలేదు ఉన్న ఇల్లు పోయింది, గుడిసె పోయింది.

## టేక్మాల్ సొసైటీ లో అవినీతి జరిగింది అని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం





కాంగ్రెస్ నిరాధారమైన వ్యాఖ్యలను ఖండించిన చైర్ మేన్ యశ్వంత్ రెడ్డి

**షణ్ముఖ తెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 10:** తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అవినీతి ఆరోపణలను టేక్మాల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. టేక్మాల్ లో శనివారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ తాను పది సంవత్సరాలుగా సొసైటీ చైర్మన్ గా పని చేస్తున్నానని సొసైటీని జిల్లాలో ఆదర్శవంతమైన సొసైటీ గా తీర్చిదిద్దానని ఆయన తెలిపారు. రాజకీయంగా కక్ష సాధింపు చర్యల్లోని భాగంగా తనపై కొందరు వ్యక్తులు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ఒకవేళ అవినీతికి పాల్పడినట్టు రుజువు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సహకారంతో సొసైటీ రెండవ సారి తాను సొసైటీ చైర్మన్ గా నియమించబడ్డానని నమ్మకంతో పని చేస్తూ రైతులకు సేవ చేస్తున్నాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మల్లయ్య డైరెక్టర్ లు కిషన్ శ్రీశైలం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప జిల్లా యువత కార్యదర్శి నాయి కోటీ భాస్కర్ మండల నాయకులు సిద్దయ్య, చింతా రవి గోవిందా చారి ఎంఎ సలీం యాదయ్య సాయిలు మహేందర్ సత్యం సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ గంపల బస్తీలో ఎండు గంజాయి గంజాయి చాక్లెట్లు స్వాధీనం



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 10:** డిపిఈఓ మేడ్చల్ ఫజియోద్దీన్ ఆధ్వర్యంలో ఎపి మాధవయ్య పర్యవేక్షణలో సుభాష్ నగర్ లోని గంపల బస్తీలో గంజాయి మరియు గంజాయి కలిగిన చాక్లెట్లు అమ్ముతున్నారనే విశ్వసనీయమైన సమాచారం మేరకు సి ఐ యాదయ్య ఎస్సై లు రామకృష్ణ రవి కానిస్టేబుల్ లు సీతారాం ప్రవీణ్ లతో కూడిన బృందంతో తనిఖీలు నిర్వహించగా అభయ్ గిరి తండ్రి విజయ్ గిరి అను బీహార్ కు చెందిన వ్యక్తి బీహార్ నుండి గంజాయిని తెచ్చి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లు గా మార్చి మరియు గంజాయి చాక్లెట్లు ను అవసరమైన వ్యక్తులకు అమ్ముతున్నారనే సమాచారం తో తనిఖీ నిర్వహించగా 4.47 కేజీల ఎండు గంజాయి 0.75 కేజీల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు . అభయ గిరి మరియు విజయ గిరి అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## బంగ్లాదేశ్ ముస్లింలకు వ్యతిరేకంగా ఏకతాటిపై కోరుట్ల హిందూ సంఘాల ర్యాలీ





**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి ఆగష్టు 10:** బంగ్లాదేశ్ లో హిందువులపై సామూహిక మారణహోమం సృష్టిస్తున్న ముస్లింలకు వ్యతిరేకంగా కోరుట్లలో రాజకీయాలకు అతీతంగా హిందూ సంఘాలు అన్నీ స్వచ్ఛందంగా ఏకతాటిపై వచ్చి నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. హింసలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా అమాయకులైన హిందువులను అతి క్రూరంగా చంపుతూ హిందూ దేవాలయాలు కూల్చివేస్తూ ఆస్తులను దోచుకొని హిందూ మహిళలను అమ్మాయిలను సామూహిక బలాత్కారము లు చేసి చంపుతున్న నర రూప రాక్షసులైన బంగ్లాదేశ్ ముస్లింల అరాచకాలను ఖండిస్తున్నామని వీలైనంత త్వరగా అక్కడి హిందువులను భారత ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేస్తూ హిందువులందరు ఒక్కటై ఐకమత్యంతో కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఇట్టి కార్యక్రమంలో భజరంగ్ దల్ విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాలు హిందూ గణపతి మండపాల యువతులు హిందూ పార్టీ నాయకులు స్వయం సేవకులు స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హడావిడిలో వాహనం హ్యాండిల్ లాక్ వేయడం మర్చిపోయారా గోవిందా





:- హ్యాండిల్ లాక్ వేయని వాహనాలను దొంగతనం చేస్తున్న దొంగలు అరెస్టు

:-నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

:- ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసిన సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి ని అభినందించిన జిల్లా ఎస్పీ

**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10:** ఈజీ మనీ కి అలవాటు పడి యువత ఎంతటి దురాగతానికైనా అలవాటు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం గుమ్మిరాల గ్రామానికి చెందిన వ్యక్తి మన్నే లక్ష్మణ్ 45 సంవత్సరాలు అనే వ్యక్తి గతంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ ఈజీ మనీ కి అలవాటు పడి హ్యాండిల్ లాక్ వేయని వాహనాలను చోరీ చేస్తూ పలువురికి అమ్ముతూ ఆ డబ్బులతో జల్సా చేస్తున్నాడు అతను దొంగతనం చేసిన వాహనాలను పలువురికి అమ్ముతూ పట్టుబడగా వారిని అరెస్టు చేసి వారి నుండి సుమారు ఇరవై ద్వి చక్ర వాహనాలు వాటి విలువ ఆరు లక్షల రూపాయలు గా ఉంటుందని తెలిపారు. అపార్ట్ మెంట్లు హాస్పిటల్ ల వద్ద కూరగాయల మార్కెట్ ల వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ల వద్ద హ్యాండిల్ లాక్ వేయడం మర్చిపోతే అలాంటి వాహనాలను మారు తాళం చేతి లతో వాహనాలను స్టార్ట్ చేసి ఎత్తుకెళుతున్నారు ఈ విధంగా దొంగతనం చేసిన బైకులను తక్కువ ధరకు అవతలి వ్యక్తులకు అమ్మి డబ్బులు సొమ్ము చేసుకుంటూ రిజిస్ట్రేషన్ పేపర్ లేవని ఇప్పుడు ఇస్తా అప్పుడు ఇస్తాను అని వారినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వాహనాలను కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరం వాహనాలు కొనుగోలు చేసిన తర్వాత ఇబ్బందులకు గురి కావద్దని తెలిపారు.

ఈ విషయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ హడావిడిలో మీ వాహనాలకు హ్యాండిల్ లాక్ వేయకుండా వెళ్లడం సరికాదని కచ్చితంగా వాహనాలను హ్యాండిల్ లాక్ వేయడం మంచిదని ఎవరైనా మి మి గ్రామాలలో అనుమానాస్పదంగా కనిపించిన పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు . చాకచక్యంగా ఈ దొంగలను పట్టుకున్న డిఎస్పీ ఉమామహేశ్వరరావు సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి లకు కానిస్టేబుల్ లకు ఎస్పీ క్యాష్ రివార్డులను అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి ఎస్సైలు చిరంజీవి రాజు ఏఎస్సై బేగ్ ఐడి పార్టీ కానిస్టేబుల్ కిరణ్ సంతోష్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొద్దు నిద్రలో కరీంనగర్ ఆర్ అండ్ బి మున్సిపాలిటీ అధికారులు

స్మార్ట్ సిటీలో నల్లా పైపు రంధ్రం పూడ్చలేరా?

సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగష్టు 10**
కరీంనగర్ నగరంలోని కోతి రాంపూర్ నుండి కమాన్ కి వచ్చే దారిలో ప్రధాన రహదారిని ఆనుకొని మైసూర్ బేకరీ దగ్గర రోడ్డుపై నల్ల నీరు పైపులు లీక్ అవుతున్నాయని ఇది గత సంవత్సర కాలం నుండి జరుగుతుందని దీనిని మరమ్మత్తులు చేయించడంలో ఆర్ అండ్ బి అధికారులు మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దీనిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజు మాట్లాడుతూ కరీంనగర్ నగరం స్మార్ట్ సిటీ గా మార్చమని చెప్పుతున్న అధికారులకు దాదాపు సంవత్సరానికి పైగా ప్రధాన రహదారి పైనే నల్లాలు లీక్ అవుతున్నాయని ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెట్టారని పైప్ లైన్ మరమ్మత్తులు చేయించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పైపులైన్ లీకేజీ వల్ల దీని ముందు స్థలం ఉన్నటువంటి ఇంటి యజమాని తన ఇంటి లోకి వెళ్లడానికి రహదారి లేక ఎవరికీ కిరాయికి ఇచ్చుకోలేని దుస్థితి ఏర్పడిందని సంవత్సరం నుండి అతడు పూర్తిగా ఆర్థికంగా చితికి పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ప్రధాన రహదారులపై నే ఈ విధంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాన రహదారి పైనే పెద్ద రంధ్రం ఉండడంతో వాహనదారులకు రాత్రి వేళలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాత్రివేళ చూడకుండా వస్తే మాత్రం ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని చాలామంది ఆ రంధ్రంలో పడుతు గాయాల పాలవుతున్నారని ఆరోపించారు. ఈ యొక్క రంధ్రాన్ని పూడ్చాలని చాలాసార్లు అధికారులకు ఇంటి యజమాని మొరపెట్టుకున్నా ఇటువైపు కన్నెత్తి చూసే అధికారులు లేకపోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. వర్షం తీవ్రంగా వస్తే మాత్రం ఆ రంధ్రం కూరాకుపోయి అందులో పడే ప్రమాదం ఉందని వెంటనే దాన్ని పూడ్చి వేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.

నల్ల పైపు రంధ్రంలో పడి ఏమైనా నష్టం జరిగితే దానికి ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులే బాధ్యత వహించాలన్నారు. అధికారులు చొరవ తీసుకొని దీన్ని పూడ్చివేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కూన రవీందర్ పి భాస్కర్ శశి కొమ్ము రవి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఉగ్రరూపం... మల్లారెడ్డి అగ్రికల్చర్ కళాశాల మందు విద్యార్థుల ఆందోళన





కళాశాల ఫర్నీచర్ ధ్వంసం

విద్యార్థుల ఆందోళనకు విద్యార్థి సంఘాల మద్దతు

యాజమాన్యం దిగి రావడంతో శాంతించిన విద్యార్థులు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 10:** మైసమ్మ గూడ లోని మల్లారెడ్డి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన బీటెక్ సంవత్సరం విద్యార్థి కి కళాశాల యాజమాన్యం న్యాయం చేయాలని కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వందలాది మంది విద్యార్థులు కళాశాల ముందు ఆందోళన దిగారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు సోఫా కు నిప్పు అంటించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటల వరకు కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. విద్యార్థుల ఆందోళనకు ఎబివిపి ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలపడంతో ఆందోళన తారా స్థాయికి చేరింది. మల్లారెడ్డికి వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. పోలీసులు జోక్యం చేసుకున్నప్పటికీ విద్యార్థులు ఎక్కడా తగ్గలేదు. చివరకు మల్లారెడ్డి కొడుకు మహేందర్ రెడ్డి,కోడలు ప్రీతి రెడ్డి దిగివచ్చి పరిస్థితిని శాంతింప చేశారు. విద్యార్థుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన అరుణ్ కుమార్ అనే విద్యార్థికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో చివరకు విద్యార్థులు శాంతి ఇచ్చారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం చదువుతున్న అరుణ్ కుమార్ అనే విద్యార్థి తరగతి గదిలో ఉండగా హార్ట్ ఎటాక్ తో మృతి చెందాడు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ విద్యార్థి సంఘాలు విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారు. సకాలంలో అంబులెన్స్ ను అరెంజ్ చేయకపోవడం వల్ల విద్యార్థి మృతి చెందాడని విద్యార్థులు విద్యార్థి సంఘాల నేతలు




ఆరోపించారు. అంబులెన్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలంటూ ఆందోళన చేపట్టారు. విద్యార్థుల డిమాండ్లు అన్ని పరిష్కరిస్తామని ముఖ్యంగా అన్ని క్యాంపస్ లకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు హెల్త్ చెకప్ క్యాంపు లను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు .

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com